క్లుప్తంగా

క్రికెట్ పోటీలు ప్రారంభం



కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్టలో 'కనిమెట్ట క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్–3' మ్యాచ్‌లను ఎంపీపీ గుంత మౌనిక ప్రారంభించారు. క్రీడాకారులు స్నేహ భావంతో ఆటలు ఆడాలని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బాలరాజు, పరశురాములు, బాబు, సురేష్, మన్యంకొండ, శివచారి, బాలన్న, నాగేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ఫుట్‌బాల్ జట్టుకు కల్వరాల విద్యార్థిని ఎంపిక



వీపనగండ్ల: మండలంలోని కల్వరాల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎన్ స్వప్న నిజామాబాద్‌లో ఈ నెల 10వ తేదీ నుంచి 3 రోజుల పాటు జరగనున్న జూనియర్ బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైందని పీఈటీ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. టోర్నమెంట్‌కు ఎంపికైన బాలికకు సింగిల్ విండో వైస్ చైర్‌పర్సన్ సరితారవీందర్‌రెడ్డి ఆర్థిక సాయం చేయడంతో పాటు ఫుట్‌బాల్ షూస్‌ను వితరణగా అందజేశారు. అలాగే ప్రయాణ ఖర్చుల కోసం పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు అంజానాయక్ ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు రాజు, కృష్ణవేణి, చంద్రకళ, శివుడు, అలివేలు తదితరులు విద్యార్థిని అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి అందజేత



కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకులలో గల మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచ్ బుచ్చన్న సొంత ఖర్చులతో కుర్చీలతో పాటు చిన్నారులు కూర్చోవడానికి చాపలు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, టీచర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో బీజే కృష్ణ, సైదయ్య, తిరుపయ్య, సురేంద్రచారి, గొల్ల శ్రీను, నాగేంద్రం అంగన్‌వాడీ టీచర్లు రాధ, జయలక్ష్మి, సునీత తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

పాన్‌గల్: విద్యుదాఘాతంతో ఎద్దు మృతిచెందిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం చిక్కేపల్లికి చెందిన మహిళా రైతు వెంకటమ్మ ఎద్దులను తెల్లరాళ్లపల్లితండా ఆనకట్ట సమీపంలో మేపుతుండగా.. సాయంత్రం వీచిన ఈదురు గాలులకు విద్యుత్ స్తంభం ఒరిగి ఒక వైపు పడింది. స్తంభానికి ఉన్న విద్యుత్ వైర్లను గమనించక అటుగా వెళ్లిన ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. తమకు జీవనాధారం అయిన ఎద్దు మృతిచెందడంతో ఆమె కన్నీరుమున్నీరయింది. దీని విలువ దాదాపుగా రూ.40 వేల వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వ పరంగా సాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మహిళ రైతును సర్పంచ్ బాలస్వామియాదవ్ ఓదార్చి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విద్యుత్ స్తంభం పరిసరాల్లో ఇసుకను తవ్వడంతో ఈదురుగాలులకు స్తంభం కిందపడిపోయిందని ట్రాన్స్‌కో అధికారులు పేర్కొన్నారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

ఆత్మకూర్: ఒకే దేశం, ఒకే చట్టం ఉండాలని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని, అందులో భాగంగానే భారతీయ జనసంఘ్ పార్టీని నెలకొల్పారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం ఆత్మకూర్‌లోని బీజేపీ కార్యాలయంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి, బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బోరెల్లి రాము, ఆనంద్, సూరి, చందు, వడ్డె శ్రీను, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

నారుమడిలో పందుల స్వైరవిహారం

మదనాపురం: మండల కేంద్రం శివారులో కరుణాకర్‌యాదవ్ అనే రైతు తన పొలంలో నాటు వేసేందుకు ఐదు ప్యాకెట్ల వరి ధాన్యం విత్తనాలను నారుమడి పోసుకున్నారు. గురువారం పందులు నారుమడిలో స్వైర విహారం చేసి, ఇష్టానుసారంగా తొక్కాయి. గతంలో కూడా పందులు సమీప రైతుల నారు మడులను నాశనం చేశాయని, అయినా అధికారులు, పాలకవర్గ సభ్యులు వాటిని నియంత్రించలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పందుల నుంచి నుంచి రైతులను కాపాడాలని కోరారు.

జగ్జీవన్‌రాం కృషితోనే పేదలకు న్యాయం



కొత్తకోటలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వనపర్తి టౌన్: రాజ్యాంగం పదేళ్ల వరకే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పరిమితం చేస్తే, వాటి ఫలాలను శాశ్వతంగా ఆ వర్గాల ప్రజలకు అందుతున్నాయంటే బాబు జగ్జీవన్‌రామ్ పుణ్యమే అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం ఎదుట భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ ఆధర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ రచన సంఘానికి అంబేడ్కర్‌ను అధ్యక్షుడిగా నియమించడంలో జగ్జీవన్‌రాం కీలక పాత్ర పోషించారని, జాతి అహంకార, కుల నిర్మూలనకు నిరంతర పోరాటాలు చేశాడని గుర్తుచేశారు. వివిధ పదవుల్లో దేశానికి ఎనలేని సేవలు చేశాడని కొనియాడారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో టీజేఎస్, బీజేపీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్, డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలకు వేరువేరు కార్యక్రమాల్లో నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమ్మర్ మియా, సమద్, అనీస్, గంధం కృష్ణ బాబు, బాబా, వెంకటేష్, జానకీరాములు, సత్యం, భాస్కర్, ఎల్లన్న, నరహరి, వేణుచారి, బీజేపీ నాయకులు కృష్ణ, వెంకట్‌రెడ్డి, రవీందర్, నారాయణ, వెంకటేశ్వర్‌రెడ్డి, కుమారస్వామి, శ్రీశైలం, బుడ్డన్న, శ్రీనివాస్‌గౌడ్, కుమార్, పెద్దిరాజు, రాములు, రాయన్నసాగర్, ప్రజా సంఘాల నాయకులు గిరిరాజాచారి, డాక్టర్ నరసింహాశర్మ, ఈశ్వర్, బండలయ్య, గద్వాల కృష్ణ, వెంకటేష్, తిమ్మప్ప, కురుమన్న, మద్దిలేటి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొత్తకోట: బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకుడు సుభాష్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన బాబు జగ్జీవన్‌రాం ఆశయాలను, ఆలోచన విధానాలకు అనుగుణంగా నేటి సమాజం అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, గాడీల ప్రశాంత్, అయ్యన్న, ప్రేమదానం, జగన్మోహన్‌రెడ్డి, ఇశ్రాయిల్, నాగభూషణం, నిక్సన్, అద్వానీ శ్రీను, చంద్రబాబు తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్: పట్టణంలోని బస్టాండ్ చౌక్‌లో బాబుజగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ గాయత్రి, మాజీఎంపీపీ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రాం నిరుపేదల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో అజ్జపాగ లక్ష్మణ్, గాలిపంపు శ్రీను, జానకీరాములు, కశ్రైశ్రీను, కిషోర్, దండుశ్రీను, జహంగీర్, అనిల్, రామకృష్ణ, కురుమూర్తి, లింగన్న, వెంకటన్న, బుచ్చన్న తదితరులు ఉన్నారు.



ఆత్మకూర్‌లో..



వనపర్తిలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయం వద్ద..

కేంద్ర పథకాలు ప్రజలకు చేరువచేయాలి



రేమద్దులలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు



సవాయిగూడెంలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

వనపర్తి టౌన్: తొమ్మిదేళ్లల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేసిన పథకాలను ప్రజలకు చేరువచేసేందుకే ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని సవాయిగూడెంలో మండల అధ్యక్షుడు దేవేందర్ ఆధ్వర్యంలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కేంద్ర పథకాలను ప్రజలకు దూరం చేయాలని చూసినా.. మోదీ పథకాలతో స్థానిక ప్రజలు లబ్ధి పొందారని, మరి కొందరికి వాటి గురించి తెలియడం లేదని అసహం వ్యక్తం చేశారు. అదేవిధంగా చిట్యాల తూర్పు తండాలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బాశెట్టి శ్రీను, పెద్దిరాజు, రామన్న గారి వెంకటేశ్వర్‌రెడ్డి, స్వామి, అరుణ్, ప్రశాంత్, శ్యామ్‌సుందర్ రెడ్డి, చిన్నస్వామి, వంశీ, శ్రీనివాసులు, శ్రీనివాస్‌గౌడ్, కుమార్ నాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

పాన్‌గల్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప, గడపకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కొల్లాపూర్ నియోజకవర్గ కన్వీనర్ అన్వేష్ అన్నారు. మండలంలోని రేమద్దులలో బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేయాలన్నారు. శక్తికేంద్ర ఇన్‌చార్జీ నరేందర్‌రెడ్డి, సహ ఇన్‌చార్జీ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీల్లో పేర్ల నమోదు చేపట్టారు. కార్యక్రమంలో లక్ష్మణ్, చంద్రశేఖర్‌గౌడు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ట్యాంకు వితరణ



పాఠశాలకు వాటర్ ట్యాంక్ అందజేస్తున్న దాతలు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని ఇంగ్లిష్ మీడియం కేజీబీవీకి యువశక్తి ఫౌండేషన్ నిర్వాహకుడు కాగితాల మధు దాతల సహకారంతో 5000 లీటర్ల సింటెక్ వాటర్ ట్యాంకును అందజేశారు. రెండు నెలల క్రితం వచ్చిన ఈదురు గాలులకు పాఠశాల వద్ద ఉన్న ట్యాంకులు కిందపడి పగిలాయి. దీంతో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్ల వద్ద ఇబ్బందులు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న మధు విద్యార్థుల సమస్యలను అధిగమించే కార్యక్రమంలో భాగంగా 5 వేల లీటర్ల ట్యాంకును గురువారం పాఠశాల ప్రత్యేక అధికారి లలిత, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు ఎదురవుతున్న నీటి సమస్యను పరిష్కరించేందుకు గట్టుకాడిపల్లి సర్పంచు దేవేందర్, వెంకటాంపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య, ఖిల్లాఘనపురం గ్రామానికి చెందిన రవిల సహకారంతో వాటర్ ట్యాంకును పాఠశాలకు అందజేశామన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానించిన ఎస్పీ



వనపర్తి: మదనాపురం పీఎస్‌లో 2022 ఏప్రిల్ 20న నమోదైన పోక్సో కేసులో నేరస్తుడికి జైలుశిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.చంద్రశేఖర్‌రావు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టేందుకు కృషి చేసిన డీఎస్పీ ఆనంద్‌రెడ్డిని, కోర్టు పోలీస్ సిబ్బందిని గురువారం ఎస్పీ రక్షితా కె.మూర్తి సన్మానించారు. గురువారం ఎస్పీ కార్యాలయానికి వారిని పిలిపించి చిన్నారుల పట్ల అసభ్యకంగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన వారికి భయం కలిగేలా.. 20 ఏళ్ల 6నెలల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించే విధంగా వాదనలు వినిపించారని అభినందించారు. నేరాల నియంత్రణకు కృషి చేసిన కానిస్టేబుల్ మన్యంకొండ, కోర్టు లెసెన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ సత్యంను ఎస్పీ అభినందించారు.

కరపత్రాల విడుదల

వనపర్తి టౌన్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 8వ తేదీన ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభ ఉంటుందని, అందుకు సంబంధించిన కరపత్రాలను గురువారం జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఎల్లయ్య, కురుమన్న, శ్రీనివాసులు, రామకృష్ణ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీలు అధిక సంఖ్యలో హాజరై, సభను విజయవంతం చేయాలని కోరారు. ఆవిర్భావ సభకు జిల్లా కేంద్రం నుంచి సుమారు 2వేల బైకులతో ర్యాలీ నిర్వహించి, సభ ప్రాంగణానికి చేరుకుంటామని పేర్కొన్నారు.



మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి



వనపర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

వనపర్తి: మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెలో భాగంగా మొదటి రోజు స్థానిక అంబేడ్కర్ చౌరస్తా నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. వారికి మద్ధతు తెలిపిన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చే వరకు ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో రాములు, మద్దిలేటి, రామచంద్రయ్య, శ్రీనివాసులు, రాజు, సతీష్, నారమ్మ, హనుమంతు, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్: గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి రాజు, సీఐటీయూ జిల్లా కోశాధికారి శ్రీహరి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష అన్నారు. గురువారం ఆత్మకూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, వెంకటన్న, నాగన్న, రమేష్, బాలకృష్ణ, రాజు, తేజ, దేవన్న, శ్రీను, చెన్నప్ప, కార్మికులున్నారు.

అమరచింత: ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి రాజు, ఏఐటీయూసీ జిల్లా సహ కార్యదర్శి రవీందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజన్న, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సామేలు, శ్యాంసుందర్, సురేష్, చెన్నప్ప, నరసింహ, శ్రీను, కథలన్నా, చుక్క అంజన్న పాల్గొన్నారు.



అమరచింతలో..



ఆత్మకూర్‌లో..

పాన్‌గల్: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదిక సమీపంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు వారు మద్దతు ప్రకటించారు.

వీపనగండ్ల: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న పంచాయతీ వర్కర్లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ గురువారం పంచాయతీ ఉద్యోగులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, ఆశన్న, రామన్‌గౌడ్, వెంకటయ్య, కృష్ణారెడ్డి, రాజన్‌గౌడ్, తిరుపతయ్య, కృష్ణయ్య, ఈశ్వరమ్మ, రాములమ్మ, సుంకులమ్మ పాల్గొన్నారు.

మదనాపురం: పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో చెన్నయ్య, గాలన్న, తిరుపతన్న, వెంకటన్న, రాములు, గట్టన్న, దస్తగిరి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరుడి విగ్రహ నిర్మాణ పనుల అడ్డగింత



పనులను అడ్డుకుంటున్న రజక సంఘం నాయకులు

కొత్తకోట: పట్టణ సమీపంలో గల అంబ భవానీ ఆలయం ఎదురుగా ప్రభుత్వ స్థలంలో బలిజల ఆరాధ్య దైవమైన బసవేశ్వరుడి విగ్రహం ఏర్పాటును స్థానిక రజకులు గురువారం అడ్డుకున్నారు. విగ్రహ నిర్మాణం పూర్తయితే సమీపంలో గల దోబీ ఘాట్‌కు వెళ్లేందుకు దారి ఇబ్బంది ఉంటుందని, మున్సిపల్ కమిషనర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. తమ సమస్యను పట్టించుకోకుండా విగ్రహ నిర్మాణ పనులు చేస్తున్నారని రజకులు మండిపడ్డారు. విగ్రహ ఏర్పాటు నిర్మాణ పనులు ఆపకపోతే పట్టణంలోని రజకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, బాలరాజు, రవి, చంద్రయ్య, లక్ష్మయ్య, నాగరాజు, మన్నెం, బాలస్వామి, శ్రీనివాసులు, కుర్మన్న, రవి, ఆంజనేయులు, తిరుపతమ్మ, అంజనమ్మ, శాంతమ్మ వెంకటమ్మ, సత్యమ్మ, బుచ్చమ్మ తదితరులు ఉన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

కొత్తకోట రూరల్: రైతులు తమకు కావాల్సిన ఎరువులు, విత్తనాలను వ్యవసాయ అధికారుల సూచనల మేరకే కొనుగోలు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం గురువారం మండలంలోని అమడబాకుల క్లస్టర్ పరిధిలో గల ఫర్టిలైజర్ షాపులను ఏఈఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఫర్టిలైజర్ షాపుల్లో గల విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. నకిలీ ఎరువులు విక్రయించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు పంటల సాగు, ఎరువుల వాడకంపై అధికారుల సూచనలు పాటించాలన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లికి చెందిన పానుగంటి మాసయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన రూ.10వేలు పంపించారు. ఆ నగదును స్థానిక నాయకులు గురువారం బాధిత కుటుంబానికి అందించారు. అంబేడ్కర్ యువజన నాయకులు రూ.6,700, స్థానిక బీఆర్ఎస్ నాయకుడు అబ్బ శేఖర్‌రెడ్డి రూ.5వేలు, సర్పంచ్ సిద్ధయ్య రూ.2,500, మాజీ ఎంపీపీ మన్నెపురెడ్డి రూ.2వేలు, డీలర్ లక్ష్మణ్‌గౌడ్ బియ్యం బస్తా, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు పానుగంటి సురేష్ రూ.2వేలు అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, నాగేంద్రం, భీంరెడ్డి, బొక్కలయ్య, ఆనంద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం



మాట్లాడుతున్న సర్పంచ్ వనం గోవిందమ్మ

పెబ్బేరు: మండలంలోని బున్యాదిపురం గ్రామ అభివృద్ధికి రూ.1.39 కోట్లు మంజూరు కావడంతో గురువారం సర్పంచ్ వనం గోవిందమ్మ హర్షం వ్యక్తం చేశారు. గతంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తండ్రి దశదిన కర్మకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్డు మార్గం ప్రయాణిస్తూ బున్యాధిపురం శివారులో వేరుశనగ పంటను పరిశీలించేందుకు ఆగిన ఆయనకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములుయాదవ్ గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం ఇచ్చారు. దీంతో సీఎం ప్రత్యేక నిధుల కింద రూ. 89 లక్షలు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కృషితో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరయ్యాయని వారు తెలిపారు. దీంతో ప్రజాప్రతినిధులు, ప్రజలు సీఎం కేసీఆర్‌కు, మంత్రి నిరంజన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బీసీ గురుకులాలు ఏర్పాటు చేయాలి

ఆత్మకూర్: అమరచింత, ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రాల్లో బీసీ గురుకులాలను ఏర్పాటు చేయాలని లిటిల్‌ఫ్లవర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మీర్జాఅక్తర్‌బేగ్ కోరారు. గురుకుల పాఠశాలలు లేని కారణంగా ఈప్రాంత విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈవిషయంపై గతంలో మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రాలు అందించామన్నారు. ఆయాపార్టీల నాయకులు ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

రైస్ మిల్లుల్లో తనిఖీ

కొత్తకోట రూరల్: సాధారణ తనిఖీలో భాగంగా రైస్ మిల్లులను పరిశీలించామని పెద్దమందడి తహసీల్దార్ సంధ్య తెలిపారు. గురువారం పెద్దమందడి మండలంలోని అమ్మపల్లి, పెద్దమందడి గ్రామ శివారులో గల రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా మిల్లుల్లో గల సీఎంఆర్ రైస్ గురించి వివరాలు సేకరించడంతో పాటు తొందరగా మిల్లింగ్ చేసి సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వాలని మిల్లుల యజమానులకు తహసీల్దార్ సూచించారు. మండలంలో గల అనుమతి ఉన్న రైస్ మిల్లుల యజమానులు ప్రభుత్వానికి ఇచ్చే సీఎంఆర్‌ను క్రమం తప్పకుండా ఇవ్వాలని ఆదేశించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ తిరుపతయ్య ఉన్నారు.

అమరచింత: సీఎంఆర్ రైస్‌మిల్లుల యాజమాన్యం ఎఫ్‌సీఐ గోదాంలకు సకాలంలో బియ్యాన్ని తరలించాలని, ఇందుకు అనుగుణంగా వరి ధాన్యం నిల్వలు ఉండాలని తహసీల్దార్ చాంద్‌పాషా అన్నారు. మండలంలోని సీఎంఆర్ రైస్ మిల్లులను గురువారం ఆయన సందర్శించి వరిధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల ద్వారా కొనుగోలు చేసిన వరిధాన్యానికి సంబంధించిన రికార్డులకు ఆయన పరిశీలించారు. ఈమేరకు తహసీల్దార్ మాట్లాడుతూ మస్తీపురం శివారులోని మహలక్ష్మి రైస్ మిల్‌తో పాటు నందిమళ్ల శివారులోని మరో రెండు రైస్ మిల్లులను ఆకస్మికంగా సందర్శించారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన

ఆత్మకూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే సుపరిపాలన సాధ్యమని ప్రజలు ఎదురు చూస్తున్నారని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తులసీరాజ్, జిల్లా కార్యదర్శి రహ్మతుల్లా, బీసీ సెల్ జిల్లా నాయకుడు గంగ అన్నారు. గురువారం మండలంలోని దేవరపల్లిలో రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగల సందర్భంగా జెండా కట్టలకు రంగులద్ది ముస్తాబు చేసారు. బీఆర్ఎస్ మోసపూరిత పాలన, బీజేపీ మతతత్వ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారని, రాష్ట్రంలో కాంగ్రెస్ 90 స్థానాల్లో గెలిచి అధికారం చేపడుతామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్, కావలి రవి, గోవర్ధన్, తిరుపతయ్య, కుర్మన్న, రాజు, కృష్ణయ్య, వెంకటేష్, అంజి, లక్ష్మన్న ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

వనపర్తి: టీడీపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడిగా రెండోసారి వనపర్తి పట్టణానికి చెందిన బి.రాములు ఎన్నికయ్యారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటయ్యయాదవ్ వెల్లడించారు. 22 మందితో కూడిన నూతన పార్లమెంట్ కమిటీని గురువారం విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు గౌస్, నందిమల్ల రమేష్, బాలరాజు, శ్రీపతిరావు, మహ్మద్‌బాషా ఉన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

వనపర్తి టౌన్: రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీఎస్‌పీఎస్‌సీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 16వ తేదీ నుంచి యాత్ర గద్వాల జిల్లాలో ప్రారంభమై రాష్ట్రంలోని 33 జిల్లాల గుండా సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, నాయకులు మోహన్‌బాబు, సాయిచందర్‌రెడ్డి, పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్‌రావు, కార్యదర్శి బౌద్ధారెడ్డి, ప్రతినిధులు చంద్రశేఖర్, రవిప్రసాద్‌గౌడ్, వరప్రసాద్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, రాజారామ్‌ప్రకాశ్, రామ్మూర్తి, గద్వాల కృష్ణ, కృష్ణయ్య, మన్యం, రాము యాదవ్, రవి, రమేష్, యాదగిరి, కురుమన్న, రవీందర్‌గౌడ్, సరేష్, మల్లికార్జున్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపూర్ మండలంలోని కంభాళాపురంతండాకు చెందిన గర్భిణి రాణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ ఇంటికి వచ్చేలోపు రాణికి నొప్పులు ఎక్కువ కావడంతో వెంటనే స్పందించిన సిబ్బంది ఈఎంటీ శివకుమార్, పైలెట్ యుగందర్ అంబులెన్స్‌లోనే మహిళకు సాధారణ డెలివరీ చేశారు. అనంతరం తల్లి, బిడ్డను జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ ఆస్పత్రిలో చేర్పించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నిర్మాణ కార్మికుల ధర్నాను విజయవంతం చేద్దాం



కొత్తకోట: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలో చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నిక్సన్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిక్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇస్తామని హామీ ఇచ్చిందని, అదేవిధంగా ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో వెంకటయ్య, కురుమూర్తి, జనార్దన్‌సాగర్, గొల్ల వెంకటయ్య, రవి, రాములు, సాయిలు, ఆశన్న, కృష్ణయ్య ఉన్నారు.